सत्यमेव जयते

**Office of the Principal Accountant General (Audit)**

**Andhra Pradesh, Hyderabad**

लोकहितार्थ सत्यनिष्ठा

Dedicated to Truth in Public Interest

# PRESS BRIEF

**(English and Telugu Versions)**

**on the Report of the**

**Comptroller and Auditor General of India**

# State Finances Audit Report

**for the year ended 31 March 2019**

## Government of Andhra Pradesh

***Report No.4 of the year 2020***

# Report of the Comptroller and Auditor General of India on State Finances, Government of Andhra Pradesh for the year ended March 2019

## The Report

The State Finances Audit Report of the Government of Andhra Pradesh intends to assess the financial performance of the State during 2018-19 and to provide the State Legislature with inputs based on audit analysis of financial data. The Report attempts to analyse the financial performance against the targets envisaged by the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Act, 2011, the Fourteenth Finance Commission Report and Budget Estimates of 2018-19. The Report contains three Chapters.

Chapter 1 is based on the Audit of Finance Accounts and makes an assessment of the Andhra Pradesh Government's fiscal position as on 31 March 2019. It provides an insight into the trends in revenue, expenditure, repayment of debt and borrowing patterns.

Chapter 2 is based on audit of the Appropriation Accounts and gives grant-wise description of appropriations and the manner in which the allocated resources were managed by the service delivery departments.

Chapter 3 is an inventory of Government of Andhra Pradesh's compliance to various reporting requirements and financial rules.

## Audit Findings

### *Fiscal situation of the State*

Revenue Receipts (₹ 1,14,671 crore) of the Government constituting 12.29 *per cent* of the Gross State Domestic Product (GSDP) (₹ 9,33,402 crore), increased by ₹ 9,609 crore (9.15 *per cent*) over the previous year (₹ 1,05,062 crore). The corresponding increase in the Revenue Expenditure during the year 2018-19 (₹ 1,28,570 crore) was 6.07 *per cent* over 2017-18 (₹ 1,21,214 crore). The Revenue Expenditure was 13.77 *per cent* of GSDP.

***(Paragraphs 1.4.2 & 1.5.2)***

The Revenue Deficit during the year 2018-19 was ₹ 13,899 crore. Revenue Deficit had exceeded the ceiling (Zero Revenue Deficit) prescribed by the 14$^{th}$ Finance Commission (FC) during the last four years, despite release of Post-devolution Revenue Deficit Grant by 14$^{th}$ FC.

Fiscal Deficit during the year was ₹ 35,467 crore, an increase of ₹ 3,086 crore (9.53 *per cent*) from ₹ 32,381 crore in 2017-18. The percentage of Fiscal Deficit to GSDP decreased from 4.00 in the previous year to 3.80 in 2018-19, but exceeded the 14$^{th}$ FC target of 3.00 and the target of 3.00 as per Medium Term Fiscal Policy Statement (MTFPS) of the State Government.

The Revenue Deficit and Fiscal Deficit, however, were understated by ₹ 1,544.78 crore and ₹ 462.91 crore respectively on account of misclassifications, short contribution of Government matching share towards NPS and non-discharge of interest liability on untransferred NPS Opening balance. Effectively, therefore, there was a Revenue Deficit of ₹ 15,443.85 crore (₹ 13,899.07 crore plus ₹1,544.78 crore) and Fiscal Deficit of ₹ 35,930.37 crore (₹ 35,467.46 crore plus ₹ 462.91 crore). The effective Fiscal Deficit of ₹ 35,930.37 crore was 3.85 per cent of GSDP.

Outstanding Public debt to GSDP ratio was 27.59 *per cent*. This was more than the ceiling of 25.16 *per cent* fixed by the 14th Finance Commission.

Non-Debt receipts were sufficient to meet Primary Revenue Expenditure.

***(Paragraph 1.3.1)***

## *Mobilisation and Application of resources*

Revenue Receipts (₹ 1,14,671 crore) in 2018-19 increased by ₹ 9,609 crore (9.15 *per cent*) over 2017-18. They were, however, lower than the budget estimates by ₹ 40,836 crore.

Own Tax Revenue during the year was ₹ 58,031 crore constituting 50.61 *per cent* of the actual Revenue Receipts (₹ 1,14,671 crore) and increased by 17.27 *per cent* over previous year (₹ 49,486 crore). Non-Tax Revenue during the year was ₹ 4,396 crore, constituting 3.83 *per cent* of Revenue Receipts and increased by 15.26 *per cent* from previous year (₹ 3,814 crore).

***(Paragraphs 1.3.2 & 1.4.2)***

Revenue Expenditure for the year 2018-19 was ₹ 1,28,570 crore and had increased by ₹ 7,356 crore over 2017-18 and was within the budget provision (₹ 1,50,272 crore) made for the year 2018-19.

Capital expenditure (₹ 19,976 crore) during 2018-19, which constituted 13.27 *per cent* of total expenditure (₹ 1,50,415 crore) and accounted for 2.14 *per cent* of GSDP (₹ 9,33,402 crore), increased by ₹ 6,485 crore over the previous year (₹ 13,491 crore).

***Recommendation: The Finance Department should rationalise the budget preparation exercise, so that the gaps between the budget estimates and actuals are bridged.***

***(Paragraph 1.5)***

## *Committed Expenditure*

The committed expenditure of the State (₹ 68,225 crore) during the year 2018-19 was 53 *per cent* of Revenue Expenditure (₹ 1,28,570 crore), and was decreased mainly due to decrease in subsidies.

***(Paragraph 1.5.2.1)***

## *National Pension System*

As on 31 March 2019 there was, a total short transfer of ₹ 663.63 crore to the National Securities Depository Limited (NSDL). The current liability stands deferred to future year(s). Further, the State Government has created interest liability on the amount not transferred to NSDL, has incorrectly used the funds that belongs to its employees, leading to possible uncertainty in the rate of return to the employees/ avoidable financial liability to the Government, and thus increasing risk of failure of the Scheme itself.

***(Paragraph 1.5.2.3)***

## *Review of Government Investments*

Government investments in Statutory Corporations, Government Companies and others were ₹ 9,500.51 crore as on 31 March 2019, out of which un-apportioned investments were ₹ 8,401.21 crore, constituting 88.43 *per cent* of the total investments.

The average rate of return on investment was negligible at 0.01 *per cent* during 2018-19, far lower than the average rate of interest, the Government paid on its borrowings (6.37 *per cent*).

***(Paragraph 1.6.1.2)***

## *Loans and Advances by State Government*

As of 31 March 2019, Loans and Advances given by the Government to Autonomous Bodies, and Corporations were ₹ 31,768 crore. While the average rate of interest on Government borrowing was 6.37 *per cent*, the interest receipts as percentage of outstanding Loans and Advances was only 0.04 *per cent.*

Government loans amounting to ₹ 1,588 crore in 2018-19 did not specify any terms and conditions, like schedule of repayment, rate of interest, number of instalments *etc.*

The current level of recovery of loans was low. In the Budget estimates, an amount ₹ 500 crore was estimated to be recovered in 2018-19. The actual recovery (₹ 277 crore), however, was 55.40 *per cent* of the estimated recovery.

***(Paragraph 1.6.1.3)***

## *Ways and Means Advances*

State Government maintained the mandatory minimum daily cash balance of ₹ 1.94 crore with Reserve Bank of India for only 115 days during the year. The State Government depended on Special Drawing Facility (SDF) (₹ 11,096 crore), Ways and Means Advances (WMA) (₹ 29,117 crore) and Overdraft (OD) (₹ 19,655 crore) for maintaining the minimum balance with RBI. The interest payment on WMA (including SDF and OD) during 2018-19 was ₹ 64 crore as against ₹ 44 crore in 2017-18.

***(Paragraph 1.6.1.4)***

## *Guarantees*

Guarantees (₹ 49,442 crore) given by the Government to the end of 2018-19 stood at 47 *per cent* of total Revenue Receipts of the preceding year (₹ 1,05,062 crore) and was within the ceiling of 90 *per cent*. The State Government received only ₹ 53,000 during the year 2018-19 as Guarantee Fee for such huge guaranteed amount. The Government extended Guarantees for the interest portion also on the loan amounting to ₹ 21.42 crore in respect of two entities.

***(Paragraph 1.6.2.3)***

## *Debt Management*

The Outstanding debt to the end of the year (₹ 2,57,510 crore) has been increasing every year due to increased borrowings. During the year 2018-19, the outstanding debt increased by

₹ 33,804 crore, *i.e.*, 15.11 *per cent* over previous year. Debt repayment as a percentage of Debt receipts decreased from 81.42 *per cent* in 2017-18 to 71.97 *per cent* during the year, indicating decrease in utilisation of Debt receipts for repayment of earlier Debt.

The maturity profile of Debt as on 31 March 2019 indicated that State had to repay 54 *per cent* of debt (₹ 1,03,550 crore) within the next seven years. State Government has to ensure additional revenue resources and well thought out debt strategy to meet this debt burden. Unless there is a definite plan to meet this liability, the resources available for development may shrink further.

***(Paragraph 1.6.2.4)***

## *Fiscal Reform Path*

The State Government (combined State), in compliance with the recommendations of the Twelfth Finance Commission (TFC), enacted the Fiscal Responsibility and Budget Management (FRBM) Act, 2005 (amended in 2011). Important targets relating to fiscal variables are to be amended from time to time in accordance with the Central Finance Commissions' recommendations. Government of Andhra Pradesh, however, is yet to amend its FRBM Act in accordance with the recommendations of the 14$^{th}$ Finance Commission.

FRBM Act, 2005 also requires the State Government to make disclosures and statements under Section 10 of FRBM Act, 2005 together with Rule 6 of Fiscal Responsibility and Budget Management Rules, 2006. The State Government, however, did not make four out of 10 disclosures required to be made.

***(Paragraph 1.7)***

## *Apportionment of assets and liabilities between Andhra Pradesh and Telangana*

An amount of ₹ 1,51,349.67 crore under Capital Heads and an amount of ₹ 28,099.68 crore under Loans and advances were yet to be apportioned between Andhra Pradesh and Telangana even after more than five years of State Re-organisation.

***(Paragraph 1.8)***

## *Excess expenditure*

Excess expenditure of ₹ 64,005.68 crore was incurred in grants/appropriations. Majority of the excess expenditure in 2018-19 occurred in Fiscal Administration mainly on account of repayment of Ways and Means Advances (₹ 59,729.01 crore). A total expenditure of ₹ 2,790.08 crore was incurred without any budget provision in 11 cases. Persistent excess expenditure occurred in Fiscal Administration grant.

***Recommendation: State Government may analyse the reasons for persistent excess expenditure, placing Grant IX – Fiscal Administration on priority. The Finance Department should ensure that no Departmental controlling officers resort to excess expenditure over the regular allocations approved by the State Legislature.***

***(Paragraphs 2.2.2.1 & 2.2.2.2)***

### *Excess Expenditure requiring regularisation*

As per Article 205 of the Constitution of India, it is mandatory for a State Government to get excess expenditure over a grant/appropriation regularised by the State Legislature. State Government did not get the excess expenditure of ₹ 1,02,504.55 crore, over and above the allocation pertaining to the years 2004-05 to 2017-18 regularised.

***Recommendation:* *All the existing cases of excess expenditure need to be got regularised at the earliest and, in future, such expenditure may be completely stopped.***

***(Paragraph 2.2.2.3)***

### *Savings*

In the year 2018-19, the total savings were ₹ 75,390.85 crore. Of which, ₹ 61,475.00 crore (81.54 *per cent*) pertain to 24 grants with savings of more than ₹ 500 crore each and also by more than 20 *per cent* of the total provision.

***(Paragraph 2.2.2.4)***

### *Personal Deposit Accounts*

There were Personal Deposit (PD) Accounts with minus and zero balances, and also variation in amounts of PD Accounts as per Accountant General (A&E) records and Comprehensive Financial Management System (CFMS), which indicated that reconciliation and review of all the PD Accounts require immediate attention of the State Government.

***Recommendation:* *Finance Department is required to review all the PD Accounts and ensure that amounts unnecessarily lying in these accounts are immediately remitted to the consolidated fund and all the inoperative deposit accounts are closed.***

***(Paragraph 3.1)***

### *Pendency of Detailed Contingent bills*

There were 3,122 Abstract Contingent (AC) bills for an amount of ₹ 1,299.82 crore pertaining to the years from 2003-04 to 2018-19, which were pending for adjustment for want of submission of Detailed Contingent (DC) bills. Advances drawn and not accounted for increases the possibility of wastage/ misappropriation/ malfeasance *etc*. Further, out of ₹ 1,101.76 crore drawn against AC bills in 2018-19, AC bills amounting to ₹ 337.03 crore (28.41 *per cent*) were drawn in March 2019 alone.

***(Paragraph 3.5)***

# 2019 మార్చితో ముగిసిన సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక స్థితిగతుల పై భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ నివేదిక

## ఈ నివేదిక గురించి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సంబంధించి రాష్ట్ర ఆర్థిక స్థితిగతుల మీద తయారుచేసిన ఈ ఆడిట్ నివేదిక, 2018–19 లో రాష్ట్ర ఆర్థికపరమైన పనితీరును అంచనా వేయడం కోసం, ఆర్థిక సమాచారంపై ఆడిట్ విశ్లేషణలను రాష్ట్ర శాసనసభకు అందజేయడం కోసం ఉద్దేశించింది. ఈ నివేదికలో ఆంధ్రప్రదేశ్ ద్రవ్య పరమైన బాధ్యత–బడ్జెట్ నిర్వహణ (సవరణ) చట్టం – 2011, పద్నాలుగో ఆర్థిక సంఘం నివేదిక, 2018–19 బడ్జెట్ అంచనాలలోని లక్ష్యాల విషయంలో ఆర్థికపరమైన పనితీరును విశ్లేషించే ప్రయత్నం జరిగింది. ఈ నివేదికలో మూడు అధ్యాయాలు ఉన్నాయి.

**అధ్యాయం** 1 ఆర్థిక పద్దులపై ఆడిట్ ఆధారంగా రూపొందింది. ఈ అధ్యాయంలో 2019 మార్చి 31 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వపు ద్రవ్య స్థితిని మదింపు వేయడం జరిగింది. రాబడి, ఖర్చులు, అప్పుల చెల్లింపు, తీసుకుంటున్న ఋణాల సరళిని ఇది వివరిస్తుంది.

**అధ్యాయం** 2 వినిమయ పద్దులపై ఆడిట్ ఆధారంగా తయారైంది. గ్రాంట్ల వారీగా వినిమయ పద్దుల వివరణను, కేటాయించిన వనరులను సేవలు అందించే డిపార్టుమెంట్లు వినియోగిస్తున్న వైనాన్ని ఈ అధ్యాయం ప్రస్తావిస్తుంది.

**అధ్యాయం** 3 వివిధ నివేదికల సమర్పణ, ఆర్థిక నియమాల పాటింపుల విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీరును తెలియజేస్తుంది.

## ఆడిట్ లో కనుగొన్న విషయాలు

### *రాష్ట్ర ప్రభుత్వ ద్రవ్య పరిస్థితి*

రాష్ట్ర స్థూల గృహోత్పత్తి (జిఎస్‌డిపి) (₹ 9,33,402 కోట్లు) లో 12.29 శాతం ఉన్న రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ రాబడి (₹ 1,14,671 కోట్లు) గడిచిన సంవత్సరం కన్నా ₹ 9,609 కోట్ల మేర (9.15 శాతం) పెరిగింది. దీనితో పోలిస్తే 2018-19లో రెవెన్యూ వ్యయం (₹ 1,28,570 కోట్లు) 2017-18 సంవత్సరం (₹ 1,21,214 కోట్లు) కన్నా 6.07 శాతం పెరిగింది. రెవెన్యూ వ్యయం జిఎస్‌డిపి లో 13.77 శాతంగా ఉంది.

***(పేరాలు 1.4.2, 1.5.2)***

2018-19 సంవత్సరానికి రెవెన్యూ లోటు ₹ 13,899 కోట్లుగా ఉంది. 14వ ఆర్థిక సంఘం సంక్రమణానంతర రెవెన్యూ లోటు గ్రాంటు విడుదల చేసినప్పటికీ గత మూడేళ్లలో రాష్ట్ర రెవెన్యూ లోటు 14వ ఆర్థిక సంఘం నిర్దేశించిన పరిమితి (శూన్య రెవెన్యూ లోటు)ని మించి ఉంది.

ఈ సంవత్సరంలో ద్రవ్యలోటు ₹ 35,467 కోట్లు. 2017-18 సంవత్సరంలోని ₹ 32,381 కోట్ల ద్రవ్యలోటు కన్నా ఇది ₹ 3,086 కోట్లు (9.53 శాతం) పెరిగింది. జిఎస్‌డిపితో పోలిస్తే ద్రవ్యలోటు గత ఏడాది 4.00 శాతం ఉండగా 2018-19లో అది 3.80 శాతానికి తగ్గింది. కానీ, ఇది 14వ ఆర్థిక సంఘం నిర్దేశించిన 3.00 శాతం పరిమితిని, ఇంకా రాష్ట్ర ప్రభుత్వ మధ్యకాలికల ద్రవ్య విధాన వివరణ పత్రం (ఎంటిఎఫ్‌పిఎస్)లో పెట్టుకున్న 3.00 శాతం పరిమితిని మించిపోయింది.

వర్గీకరణలో దోషాలు, జాతీయ పింఛను వ్యవస్థకు తక్కువగా బదిలీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం వాటా, బదిలీ చేయని జాతీయ పింఛను వ్యవస్థ బ్యాలెన్స్‌పై విడుదల చేయని వడ్డీ బాధ్యత వలన రెవెన్యూ లోటును ₹ 1,544.78 కోట్ల మేర, ద్రవ్య లోటును ₹ 462.91 కోట్ల మేర తక్కువగా చూపించడమైనది. కావున వాస్తవంగా రెవెన్యూ లోటు ₹ 15,443.85 కోట్లు (₹ 13,899.07 కోట్లు + ₹ 1,544.78 కోట్లు), ద్రవ్యలోటు ₹ 35,930.37 కోట్లు (₹ 35,467.46 కోట్లు + ₹ 462.91 కోట్లు) గా ఉండాలి. అలా లెక్కించిన ₹ 35,930.37 కోట్ల ద్రవ్య లోటు జిఎస్‌డిపిలో 3.85 శాతం అవుతుంది.

జిఎస్‌డిపిలో ప్రభుత్వ ఋణబకాయిల నిష్పత్తి 27.59 శాతంగా ఉంది. ఈ నిష్పత్తి 14వ ఆర్థిక సంఘం నిర్దేశించిన 25.16 శాతం

పరిమితి కన్నా అధికం.
రాష్ట్ర ఋణేతర రాబడులు ప్రాథమిక రెవెన్యూ వ్యయాన్ని భరించడానికి సరిపోతాయి.

*(పేరా 1.3.1)*

***వనరుల సమీకరణ మరియు వాటి వినియోగం***

2018-19 లో రెవెన్యూ రాబడులు (₹ 1,14,671 కోట్లు) 2017-18 సంవత్సరపు రాబడుల కన్నా ₹ 9,609 కోట్లు (9.15 శాతం) పెరిగాయి. ఐతే, ఇవి బడ్జెట్ అంచనాల కన్నా ₹ 40,836 కోట్లు తక్కువగా ఉన్నాయి.
రాష్ట్ర ప్రభుత్వ స్వంత పన్నుల రాబడి ₹ 58,031 కోట్లు. ఇది మొత్తం రెవెన్యూ రాబడి (₹ 1,14,671 కోట్లు)లో 50.61 శాతం ఉంది. గడిచిన సంవత్సరం (₹ 49,486 కోట్లు) కన్నా ఈ ఏడాది స్వంత పన్నుల రాబడి 17.27 శాతం పెరిగింది. ఈ ఏడాది వచ్చిన ₹ 4,396 కోట్ల పన్నేతర రాబడి రాష్ట్ర మొత్తం రెవెన్యూ రాబడులలో 3.83 శాతంగా ఉంది. గడిచిన సంవత్సరం (₹ 3,814 కోట్లు) కన్నా పన్నేతర రాబడి 15.26 శాతం పెరిగింది.

*(పేరాలు 1.3.2, 1.4.2)*

2018-19 సంవత్సరంలో రెవెన్యూ వ్యయం ₹ 1,28,570 కోట్లు కాగా, 2017-18 సంవత్సరంతో పోలిస్తే ₹ 7,356 కోట్ల మేర పెరిగింది. ఇది 2018-19 సంవత్సర బడ్జెటులో కేటాయించిన మొత్తం (₹ 1,50,272 కోట్లు) లోపునే ఉంది.
2018-19లో క్యాపిటల్ ఖర్చు (₹ 19,976 కోట్లు) రాష్ట్ర మొత్తం వ్యయం(₹ 1,50,415 కోట్లు)లో 13.27 శాతం ఉండగా, జిఎస్‌డిపి (₹ 9,33,402 కోట్లు) లో 2.14 శాతంగా ఉంది. గత సంవత్సరం (₹ 13,491 కోట్లు) కన్నా కాపిటల్ వ్యయం ₹ 6,485 కోట్ల మేర పెరిగింది.

***సిఫారసు:** బడ్జెటు అంచనాలు, వాస్తవాల మధ్య అంతరాన్ని తగ్గించే విధంగా ఆర్థిక శాఖ బడ్జెటు తయారీ కసరత్తును హేతుబద్ధం చేయాలి.*

*(పేరా 1.5)*

***తప్పనిసరి ఖర్చులు***

2017-18 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ తప్పనిసరి ఖర్చులు (₹ 68,225 కోట్లు) రెవెన్యూ వ్యయం (₹ 1,28,570 కోట్లు) లో 53 శాతం ఉన్నాయి. ప్రధానంగా రాయితీలు తగ్గడం వలన ఇవి తగ్గాయి.

*(పేరా 1.5.2.1)*

***జాతీయ పింఛను వ్యవస్థ***

2019 మార్చి 31 నాటికి నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్ఎస్‌డిఎల్) కు మొత్తం మీద ₹ 663.63 కోట్లు తక్కువగా బదిలీ చేయడం జరిగింది. అంటే, ప్రస్తుత చెల్లింపు బాధ్యతను తరువాతి సంవత్సరానికి/సంవత్సరాలకు వాయిదా వేయడమైంది. పైగా, ఎన్ఎస్‌డిఎల్ కు బదిలీ చేయని సొమ్ముపై వడ్డీ చెల్లించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉండడమే కాకుండా, ఉద్యోగులకు చెందిన నిధులను ప్రభుత్వం సరికాని రీతిలో వినియోగించినట్లయింది. దీనివల్ల, ఉద్యోగులకు సమకూరే ప్రతిఫలం రేటులో అనిశ్చితి ఏర్పడడం/ప్రభుత్వంపై నివారించదగిన ఆర్థిక భారం పడే అవకాశం ఉంది. దాంతో మొత్తానికి ఈ పథకమే విఫలమయ్యే ప్రమాదావకాశం పెరుగుతోంది.

*(పేరా 1.5.2.3)*

***ప్రభుత్వ పెట్టుబడులపై సమీక్ష***

చట్టబద్ధమైన కార్పొరేషన్లు, ప్రభుత్వ కంపెనీలు, ఇతర సంస్థల్లో 2019 మార్చి 31 నాటికి ప్రభుత్వం పెట్టిన పెట్టుబడులు ₹ 9,500.51 కోట్లు కాగా, అందులో 88.43 శాతం, అంటే ₹ 8,401.21 కోట్ల పెట్టుబడులు రెండు రాష్ట్రాల మధ్య ఇంకా పంపకం కాలేదు.

2018-19లో పెట్టుబడులపై వచ్చిన సగటు ప్రతిఫలం నామమాత్రంగా 0.01 శాతం ఉంది. ఇది ప్రభుత్వం తీసుకున్న ఋణాలపై చెల్లించిన సగటు వడ్డీ రేటు (6.37 శాతం) కన్నా చాలా తక్కువ.

*(పేరా 1.6.1.2)*

### *రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఋణాలు, అడ్వాన్సులు*

2019 మార్చి 31 నాటికి స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థలకు, కార్పొరేషన్లకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఋణాలు, అడ్వాన్సులు ₹ 31,768 కోట్లు. ప్రభుత్వం తీసుకున్న ఋణాలపై చెల్లించే సగటు వడ్డీ రేటు 6.37 శాతం ఉండగా, రాష్ట్ర ప్రభుత్వానికి రావలసి ఉన్న మొత్తం ఋణాలు, అడ్వాన్సులతో పోలిస్తే వడ్డీ రాబడి కేవలం 0.04 శాతంగా ఉంది.
2018-19 సంవత్సరంలో ప్రభుత్వం ఇచ్చిన ₹ 1,588 కోట్ల ఋణాలకు సంబంధించి వాటిని తిరిగి చెల్లించవలసిన కాలపట్టిక, వడ్డీ రేటు, వాయిదాల సంఖ్య మొదలైన షరతులు, నిబంధనలను నిర్దేశించలేదు.

ప్రస్తుతం ఋణాల రికవరీ స్థాయి చాలా తక్కువగా ఉంది. 2018-19 బడ్జెటు అంచనాలలో ఋణ వసూళ్లు ₹ 500 కోట్లుగా అంచనా వేసారు. ఐతే, వాస్తవంగా రికవరీ అయిన మొత్తం (₹ 277 కోట్లు) అంచనా వేసిన మొత్తంలో 55.40 శాతం ఉంది.

*(పేరా 1.6.1.3)*

### *వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సులు*

భారతీయ రిజర్వు బ్యాంకు వద్ద రాష్ట్ర ప్రభుత్వం కనీసం ₹ 1.94 కోట్ల రోజువారీ నగదు నిల్వను తప్పనిసరిగా ఉంచవలసి ఉండగా, 2018-19 సంవత్సరంలో కేవలం 115 రోజులు మాత్రమే కనీస నిల్వ ఉంచింది. ఆర్‌బిఐ వద్ద రోజువారీ కనీస నగదు నిల్వను నిర్వహించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం నగదు పొందే ప్రత్యేక సౌకర్యం (స్పెషల్ డ్రాయింగ్ ఫెసిలిటీ-ఎస్‌డిఎఫ్) (₹ 11,096 కోట్లు), వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సులు (డబ్ల్యుఎమ్ఏ) (₹ 29,117 కోట్లు) ఓవర్ డ్రాఫ్టు (ఓడి) (₹ 19,655 కోట్లు) లపై ఆధారపడింది. డబ్ల్యుఎమ్ఏ (ఎస్‌డిఎఫ్, ఓడి లతో సహా)లపై 2017-18 లో ₹ 44 కోట్ల వడ్డీ చెల్లించగా, 2018-19 లో చెల్లించిన వడ్డీ ₹ 64 కోట్లు.

*(పేరా 1.6.1.4)*

### *పూచీకత్తులు (గ్యారంటీలు)*

2018-19 చివరి నాటికి ప్రభుత్వం ఇచ్చి ఉన్న పూచీకత్తులు (₹ 49,442 కోట్లు) గత ఏడాది రెవెన్యూ రాబడుల (₹ 1,05,062 కోట్లు)లో 47 శాతంగా, అంటే నిర్దేశిత 90 శాతం పరిమితికి లోబడి ఉన్నాయి. 2018-19 సంవత్సరంలో పూచీ కమీషను కేవలం ₹ 53,000 మాత్రమే వచ్చింది. రెండు సంస్థలకు సంబంధించిన ₹ 21.42 కోట్ల ఋణంపై వడ్డీ అంశానికి కూడా ప్రభుత్వం పూచీకత్తు ఇచ్చింది.

*(పేరా 1.6.2.3)*

### *ఋణాల నిర్వహణ*

ప్రతి ఏటా తీసుకుంటున్న రుణాలు పెరుగుతుండడంతో 2018-19 సంవత్సరాంతానికి ఋణబకాయిలు ₹ 2,57,510 కోట్లకు చేరుకున్నాయి. ఈ సంవత్సరంలో ఋణబకాయిలు గత ఏడాది కన్నా ₹ 33,804 కోట్లు, అనగా 15.11 శాతం పెరిగాయి. తీసుకున్న ఋణాలతో పోలిస్తే తిరిగి చెల్లించిన ఋణాల నిష్పత్తి 2017-18లో 81.42 శాతం నుండి 2018-19లో 71.97 శాతానికి తగ్గింది. ఋణాల రాబడులను పాత ఋణాల చెల్లింపు కోసం వినియోగించడం తగ్గిందని ఇది సూచిస్తోంది.
2019 మార్చి 31 నాటికి రాష్ట్ర ఋణాల పరిపక్వత సమయసూచికను పరిశీలిస్తే, రాబోయే ఏడు సంవత్సరాలలో 54 శాతం (₹ 1,03,550 కోట్లు) ఋణాలను రాష్ట్రం తీర్చాల్సి ఉంటుందన్న విషయం తెలుస్తుంది. ఈ ఋణ భారాన్ని అధిగమించడానికి రాష్ట్ర ప్రభుత్వం అదనపు రెవెన్యూ వనరులను సమకూర్చుకొనేలా చూడడంతో పాటు, ఒక వివేచనాత్మక ఋణవ్యూహాన్ని రూపొందించుకోవాల్సి ఉంటుంది. ఈ ఋణబాధ్యతను నిర్వర్తించడానికి ఒక నిర్దిష్ట ప్రణాళిక లేకపోతే అభివృద్ధి కార్యకలాపాల కోసం మిగిలే వనరులు మరింత తగ్గిపోయే అవకాశముంది.

*(పేరా 1.6.2.4)*

### *ద్రవ్య సంస్కరణల పథం*

పన్నెండవ ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు రాష్ట్ర (ఉమ్మడి రాష్ట్రం) ప్రభుత్వం 'ద్రవ్యపరమైన బాధ్యత, బడ్జెటు నిర్వహణ (ఎఫ్ఆర్ బిఎం) చట్టం-2005' చేసింది (దీనిని 2011లో సవరించారు). ద్రవ్యపరమైన పరామితులకు సంబంధించిన ముఖ్యమైన లక్ష్యాలను కేంద్ర ఆర్థిక సంఘాల సిఫార్సులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు సవరించాల్సి ఉంటుంది. ఐతే, పద్నాల్గవ ఆర్థిక సంఘం సిఫార్సులకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎఫ్ఆర్‌బిఎం చట్టాన్ని ఇంకా సవరించవలసి ఉంది.

ఎఫ్ఆర్‌బిఎం చట్టం-2005 లోని సెక్షను 10 తో పాటు ద్రవ్యపరమైన బాధ్యత, బడ్జెటు నిర్వహణ నియమావళి-2006 లోని నియమం 6 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం కొన్ని వివరాలను వెల్లడించడం, వివరణలను ఇవ్వడం కూడా చేయాల్సి ఉంటుంది. ఐతే, అటువంటి 10 అంశాలకు గాను నాలుగింటికి సంబంధించిన సమాచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడి చేయలేదు.

*(పేరా 1.7)*

### *ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య ఆస్తులు, ఋణబాధ్యతల పంపకం*

రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ జరిగి ఐదేళ్లు గడిచినప్పటికీ, క్యాపిటల్ పద్దుల కింద ఉన్న ₹ 1,51,349.67 కోట్లు, ఋణాలు-అడ్వాన్సుల పద్దుల కింద ఉన్న ₹ 28,099.68 కోట్ల మొత్తాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య ఇంకా పంపకం జరగాల్సి ఉంది.

*(పేరా 1.8)*

### *అధిక వ్యయం*

ఈ సంవత్సరం గ్రాంట్లు/అప్రోప్రియేషన్లలో ₹ 64,005.68 కోట్ల అధిక వ్యయం అయ్యింది. 2018-19లో అయిన అధిక వ్యయంలో ఎక్కువ భాగం ఆర్థిక పాలన గ్రాంటులో ప్రధానంగా వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సులను తిరిగి చెల్లించడం (₹ 59,729.01 కోట్లు) వల్ల జరిగింది. బడ్జెటులో కేటాయింపులు లేకుండానే 11 కేసులలో ₹ 2,790.08 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయడం జరిగింది. ఆర్థిక పాలన గ్రాంటులో పదేపదే అధిక వ్యయం జరుగుతోంది.

*సిఫారసు: **పదేపదే అవుతున్న అధిక వ్యయాలకు గల కారణాలను, ప్రత్యేకించి గ్రాంటు సంఖ్య IX – ద్రవ్య పాలనకు ప్రాధాన్యత ఇస్తూ, రాష్ట్ర ప్రభుత్వం విశ్లేషించాలి. శాఖానియంత్రణ అధికారులెవ్వరూ రాష్ట్ర శాసనసభ ఆమోదించిన రెగ్యులర్ కేటాయింపులను మించి అధిక ఖర్చు చేయకుండా ఉండేలా ఆర్థిక శాఖ నిర్ధారించుకోవాలి.***

*(పేరాలు 2.2.2.1, 2.2.2.2)*

### *క్రమబద్ధీకరించవలసిన అధిక వ్యయం*

భారత రాజ్యాంగంలోని 205 వ అధికరణం ప్రకారం, ఏదైనా గ్రాంటు/అప్రోప్రియేషనుకు మించి చేసిన అధిక వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర శాసనసభ ద్వారా క్రమబద్ధీకరింపజేసుకోవడం తప్పనిసరి. 2004-05 నుండి 2017-18 మధ్య సంవత్సరాలలో కేటాయింపులకు మించి చేసిన ₹ 1,02,504.55 కోట్ల అధిక వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇంకా క్రమబద్ధీకరించుకోలేదు.

*సిఫారసు: **ప్రస్తుతం ఉన్న అధిక వ్యయాల కేసులన్నింటినీ త్వరగా క్రమబద్ధీకరింపచేసుకోవాల్సిన అవసరం ఉంది. భవిష్యత్తులో, రాష్ట్ర శాసనసభ అటువంటి అధిక ఖర్చు చేయడాన్ని పూర్తిగా నిలిపివేయాలి.***

*(పేరా 2.2.2.3)*

### *మిగుళ్లు*

2018-19 సంవత్సరంలో మిగుళ్ళ మొత్తం ₹ 75,390.85 కోట్లు. ఇందులో, ₹ 61,475.00 కోట్లు (81.54 శాతం) ₹ 500 కోట్ల కంటే ఎక్కువ మిగుళ్ళు ఉండి, ప్రతి కేసులోనూ మిగుళ్లు బడ్జెటు కేటాయింపులో 20 శాతానికి పైగా వున్న 24 గ్రాంట్లకు సంబంధించినవి.

*(పేరా 2.2.2.4)*

### *వ్యక్తిగత డిపాజిట్ ఖాతాలు*

వ్యక్తిగత డిపాజిట్ (పీడీ) ఖాతాలలో, ఋణాత్మక లేదా శూన్య నిల్వలు గల పీడీ ఖాతాలు ఉండడం మరియు అకౌంటెంట్ జనరల్

(ఏ&ఈ) కార్యాలయం రికార్డులతో పోలిస్తే సమగ్ర ఆర్థిక నిర్వహణ వ్యవస్థ (సిఎఫ్ఎంఎస్) లో చూపించిన నిల్వల మధ్య వ్యత్యాసాలుండడం వంటివి ఉన్నాయి. అన్ని పీడీ ఖాతాలను సరిపోల్చి చూసుకోవడం, సమీక్షించడంపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణం దృష్టి సారించవలసిన అవసరముందని ఇవి సూచిస్తున్నాయి.

***సిఫారసు:* ఆర్థిక శాఖ అన్నీ పిడి ఖాతాలను సమీక్షించి ఖాతాలలో నిరుపయోగంగా ఉన్న నిల్వలను తక్షణమే సంచిత నిధికు తక్షణమే బదిలీ చెయ్యాలి మరియు నిర్వహణలో లేని అన్ని డిపాజిట్ ఖాతాలను మూసివేయాలి.**

*(పేరా 3.1)*

***వివరణాత్మక కంటింజెంట్ బిల్లుల బకాయిలు***

2003-04 నుండి 2018-19 మధ్య సంవత్సరాలకు సంబంధించిన ₹ 1,299.82 కోట్ల విలువైన 3,122 సంక్షిప్త కంటింజెంట్ (ఏసీ) బిల్లులు వాటికి సంబంధించిన వివరణాత్మక కంటింజెంట్ (డీసీ) బిల్లులు సమర్పించని కారణంగా పెండింగులో ఉన్నాయి. అడ్వాన్సులు తీసుకొని వాటికి ఖర్చుల వివరాలు సమర్పించకపోవడం వల్ల నిధులు వృధా/దుర్వినియోగానికి/తప్పిదాలకు అవకాశం పెరుగుతుంది. అంతేకాకుండా, 2018-19లో డ్రా చేసిన మొత్తం ₹ 1,101.76 కోట్ల ఏసీ బిల్లుల్లో, ₹ 337.03 కోట్ల (28.41 శాతం) విలువ గల ఏసీ బిల్లులు కేవలం 2019 మార్చిలోనే డ్రా చేయడం జరిగింది.

*(పేరా 3.5)*